


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A++' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్ : 0891-2844000

MAY 12 - 18, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen

సంపుటి : 3 | సంచిక : 118 | పేజీలు : 4

## ఏయూ వేదికగా అంతర్జాతీయ


# జీవ వైవిధ్య దినోత్సవం

**నేషనల్ బయో డైవర్సిటీ అధారిటీ, ఏయూ సంయుక్తంగా నిర్వహణ**

**పోస్టర్‌ను ఆవిష్కరించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**



**ఏయూ న్యూస్, మే :** అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని ఈ నెల 22, 23వ తేదీల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించనున్నారు. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ, ఏయూ బోటనీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డితో కలిసి నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ కార్యదర్శి డాక్టర్ బి.బాలాజీ ఇటీవల ఆవిష్కరించారు. ఏయూలో సెనెట్ సమావేశ మందిరం వేదికగా ఇటీవల ఈ కార్యక్రమం జరిగతింది. అనంతరం డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బయోడైవర్సిటీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22న తరువాయి 3 లో

# ఏయూలో ఆర్కిడ్లు కనువిందు

వివరాలు 2లో..

## పరిపాలన భవనంలోని పలు సెక్షన్ల..

# సేవలు పరిశీలించిన రిజిస్ట్రార్

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని పలు సెక్షన్ల సేవలను రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ శనివారం పరిశీలించారు. వర్సిటీలో వివిధ అంశాలకు సంబంధించి పరిపాలనా పరమైన సేవలను ఆయా సెక్షన్లు నిత్యం అందిస్తుంటాయి. ఈ నేపథ్యంలో ఆయా సెక్షన్ల ద్వారా అందిస్తున్న సేవలను రిజిస్ట్రార్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. సమర్ధవంతమైన సేవలతో పాటు కార్యాలయాలు ఆధునీకరణ, అవసరమైన మార్పులు, మరమ్మత్తులు చేపట్టడం తదితర అంశాలపై సూచనలు చేశారు. ప్రతీ విభాగాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించడం, విద్యార్థులకు, ఉద్యోగులకు మరింత సమర్ధవంతమైన సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో రిజిస్ట్రార్‌తో పాటు డీఆర్ సాంబమూర్తి, ఏఆర్ గోపాల కృష్ణ, పలువురు సూపరిండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



## ఏయూని సందర్శించిన

# ఇండియానా వర్సిటీ ఆచార్యుడు

**ఏయూతో సంయుక్తంగా కోర్సులు నిర్వహణపై ఆసక్తి**

**రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో సమావేశం**



వివరాలు 4 లో..



ఏయూ బొటానికల్ గార్డెన్‌లో వైల్డ్ ఆర్కిడ్స్‌ను తిలకిస్తున్న ఆస్ట్రేలియన్ విజిటర్స్



డెంద్రోబియం ఎఫిల్లం



రింకోస్టైలిస్ రెట్యూజా

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆర్కిడ్ మొక్కలు కనువిందు చేస్తున్నాయి. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, బొటనీ విభాగాధిపతి ఆచార్య సంధ్య దీపికల సూచనలకు అనుగుణంగా బొటనీ విభాగం ఆచార్యులు, విద్యార్థులను భాగస్వాములను చేస్తూ వర్సిటీలో బొటానికల్ గార్డెన్స్‌తో పాటు క్యాంపస్ వ్యాప్తంగా ఆరోగ్య కరమైన, సుందరీకరణమైన వాతావరణాన్ని పెంపొందించే దిశగా హార్టికల్చర్ గార్డెన్ అభివృద్ధితో పాటు క్యాంపస్ వ్యాప్తంగా నేటీవ్ ప్లాంట్స్ అభివృద్ధికి విస్తృతంగా కృషిచేస్తోంది. ఇప్పటికే హార్టికల్చర్ గార్డెన్ ద్వారా అమెరికాకు చెందిన నాసా సూచించిన ఆలంకరణతో కూడిన ఆక్సిజన్ ప్లేంట్స్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఆరోగ్యాన్ని పెంచడంతో పాటు బ్యుటిఫికేషన్‌ను పెంపొందించే మొక్కలు ఇక్కడ ఎక్కువగా అభివృద్ధి చేస్తున్నారు. దీంతో పాటు బొటనీ విభాగ పరిసరాల్లోని బొటానికల్ గార్డెన్‌లో అంతరించిపోవడానికి సిద్ధంగా ఉన్న మొక్కలతో పాటు సీత ఆశోక, మోదిగ, వివిధ రకాల మెడిసినల్ ప్లాంట్స్ పెంచుతున్నారు. అటవీ ప్రాంతాల్లో మాత్రమే పెరిగే వైల్డ్ ఆర్కిడ్స్ డెంద్రోబియం ఎఫిల్లం, రింకోస్టైలిస్ రిట్యుజా, పాలిడేటా ఇంబ్రికేటా, వేండా జాతులు, సింబీడియం ఎఫిల్లం మొదలగు జాతులను సంరక్షిస్తున్నారు. అరుదైన ఈ మొక్కలు ఇటీవల ఏయూలో జరిగిన నాక్ పర్యటన బృందాన్ని సైతం ఆకట్టుకున్నాయి. ఈ మొక్కలను తిలకించేందుకు నాక్ ప్రతినిధులు ఆసక్తి కనభరిచారు. దీంతో పాటు ఏయూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని ఆనుకొని వర్సిటీ ఫ్రూట్స్ గార్డెన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. మెడిసినల్ ప్లాంట్స్‌తో కూడిన సీతాఫలం, రామఫలం, వాటర్ యాఫిల్, జామ, సపోట, ఉసిరి వంటి రకాలకు చెందిన మొక్కలతో ఈ గార్డెన్‌ను తీర్చిదిద్దుతున్నారు.

# ఏయూలో ఆర్కిడ్లు కనువిందు





వేండా



రింకోస్టైలిస్ రెట్యూజా



రింకోస్టైలిస్ రెట్యూజా



ఎకంపె ట్రీమోస



సరాక ఆశోక (సీత ఆశోక)



సరాక ఆశోక (సీత ఆశోక)



ఆర్కిడ్‌లను తిలకిస్తున్న నాక్ బృందం

## వీసీ సార్ సూచనలతో..

క్యాంపస్ అంతా నేటీవ్ ప్లాంట్స్‌తో నింపేయాలనే వీసీ సార్ సూచనలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాం. ఫారెస్ట్‌లో మాత్రమే కనిపించే వైల్డ్ ఆర్కిడ్లను వర్సిటీ బొటానికల్ గార్డెన్‌లో పెద్ద ఎత్తున సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే లోకల్ ఫారెస్ట్‌లో కనిపించే 43 రకాల మొక్కలు క్యాంపస్ వ్యాప్తంగా ప్లాంటేషన్ చేశాం. మోదిగ, తెల్లమద్ది, వెలగ, వేప, గానుగ, మారేడు, నేరేడు, నాగలింగం మొదలగు మొక్కలు ప్రస్తుతం వర్సిటీలో పెద్దఎత్తున గ్రో అవుతున్నాయి. దీంతో పాటు నేషనల్ బయో డైవర్సిటీ ఆథారిటీ ప్రతినిధులు ఇటీవల ఏయూని సందర్శించిన సమయంలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సార్ సూచనల మేరకు వర్సిటీలో బయోడైవర్సిటీ పార్కు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిచూపారు. వీసీ సార్, బోటని విభాగాధిపతి ఆచార్య సంధ్యదీపికల ఆదేశాలకు అనుగుణంగా త్వరలో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు కార్యరూపం దాల్చనున్నాయి. రూ.2 కోట్లతో ఈ పార్కు అభివృద్ధి చేయాలనేది ఆలోచన. అరుదైన మొక్కలు, ఏనిమల్స్ సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ పార్కు ముఖ్యలక్ష్యం. 4 నుంచి 5 ఏకరాల స్థలంలో ఈ పార్కు నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే వర్సిటీ పర్యాటకులకు కేంద్రంగా మారుతుంది.



డాక్టర్ జె.ప్రకాశరావు,
బోటనీ డిపార్టుమెంట్

# ఈ వారం డాక్టరేట్లు

## విద్యాసాగర్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి పెదపూడి సత్యరాఘవ విద్యాసాగర్‌కి డాక్టరేట్ లభించింది. ఏయూ కెమిస్ట్రీ విభాగంలో ' గ్రీన్ సింథసిస్ ఆఫ్ సిల్వర్ నానో పార్టికల్స్, మాగ్నటైట్ నానో పార్టికల్స్ మరియు జింక్ ఆక్సైడ్ నానో పార్టికల్స్ బై యూజింగ్ యాక్యస్ లీఫ్ ఎక్స్ట్రాక్షన్స్ ఆఫ్ ససూరియా ఒబెవాల్టా ఎడ్యా ఫర్ రిమోవల్ ఆఫ్ ఆర్గానిక్ డ్రై పొట్యూటన్ట్స్, కెటిలాసిస్ యాంటీ ఆక్సిడెంట్ అండ్ యాంటీ బాక్టీరియల్ అప్లేకేషన్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో సత్యరాఘవ విద్యాసాగర్ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య కె.బసవయ్య పర్యవేక్షణలో సత్యరాఘవ విద్యాసాగర్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు విద్యాసాగర్‌కు అభినందనలు తెలియజేశారు.

## దివాకరరావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి పి.దివాకరరావుకు డాక్టరేట్ లభించింది. ఏయూ విద్య విభాగంలో 'ఏ స్టడీ ఆన్ ద పెర్షిపెషన్ ఆఫ్ 10 గ్రేడ్ స్టూడెంట్స్ టూవర్డ్స్ లెర్నింగ్ మ్యాథమిథిక్స్ అండ్ ఇంగ్లీషు ఇన్ ద సెకండ్రీ స్కూల్స్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో దివాకరరావుకు ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య నిమ్మ వెంకటరావు , ఆచార్య టి.షారోన్‌రాజుల సంయుక్త పర్యవేక్షణలో దివాకరరావుకు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు దివాకరరావుకు అభినందనలు తెలియజేశారు.

## అశ్విని లావణ్యకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని పూడి అశ్విని లావణ్యకి డాక్టరేట్ లభించింది. ఏయూ ఫార్మాస్యూటికల్ సైన్స్‌లో 'ఫర్మొలేషన్ అండ్ భైయోపార్మాస్యూటికల్ ఇవాల్యూయేషన్ ఆఫ్ టెకగ్రిలోర్ లోడెడ్ ఫెజైలెటెడ్ సోలిడ్ లిపిడ్ నానోపార్టికల్స్ యూజింగ్ క్వాలిటీ బై డిజైన్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో అశ్విని లావణ్యకి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. పార్మశీ కళాశాల ఆచార్యురాలు డాక్టర్ పి.శైలజ పర్యవేక్షణలో అశ్విని లావణ్యకి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు అశ్విని లావణ్యకు అభినందనలు తెలియజేశారు.

## ఏయూ వేదికగా అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం

▶▶ మొదటి పేజీ తరువాయి

బీచ్ రోడ్డులో ఏయూ కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభ సదస్సు జరుగుతుందన్నారు. దీంతో పాటు ఎగ్జిబిషన్‌ను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. 23న సదస్సు ఏయూ వృక్షశాస్త్ర విభాగంలో కొనసాగుతుందన్నారు. ప్రతి వ్యక్తి జీవితం జీవవైవిధ్యతతో ముడిపడి ఉందన్న ఆయన ప్రతీ వ్యక్తిని ఈ కార్యక్రమంలో భాగస్వామిని చేస్తూ జీవవైవిధ్యం పరిరక్షణ దిశగా ముందుకు సాగనున్నట్లు వెల్లడించారు. ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ మెంబర్ సెక్రటరీ బి.వి.ఎ.కృష్ణమూర్తి మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణ దిశగా విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలకు బోర్డు సహకారం అందిస్తామన్నారు. సంరక్షణ, పరిశోధన, అధ్యయన రంగాలకు ఉపయుక్తంగా వర్శటీలో జీవవైవిధ్యతను పరిరక్షించాలని కోరారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ బయో డైవర్సిటీ పార్కు ఏయూలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా స్థలాన్ని సైతం గుర్తించినట్లు వెల్లడించిన ఆయన త్వరలోనే ఇది సాకారం కానుందన్నారు. ఏయూ వేదికగా వెయ్యి స్టార్టప్ సంస్థలు సేవలను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు. ఏయూ టెక్ హబ్‌లో ఇప్పటికే 172 సంస్థలు పని చేస్తున్నాయన్నారు. విదేశీ విద్యార్థుల సంఖ్య వెయ్యి మార్క్ దాటిందన్నారు. ఏయూలో ఏర్పాటు చేసిన స్టార్టప్ కేంద్రాలు, టెక్, ఫార్మా, ఫుడ్ సైన్స్, అక్వా రంగాలకు అవసరమైన సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, వృక్షశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సంధ్య దీపిక, ఆచార్య ఎస్.బి.పడాల్, ఆచార్య రత్నకుమార్, ఆచార్య బలరాం పడాల్, డాక్టర్ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూని సందర్శించిన ఇండియానా వర్సిటీ ఆచార్యుడు



**ఏయూ న్యూస్, మే :** అమెరికాలోని ఇండియానా యూనివర్సిటీకి చెందిన డాక్టర్ మంగిలాల్ అగర్వాల్ ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏయూతో బోధన, పరిశోధన భాగస్వామ్యం, సంయుక్తంగా కోర్సుల నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. అమెరికాలో ఉన్నత విద్యను అభ్యశించాలని భావించే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పీహెచ్‌డి ప్రవేశాలు, పోస్ట్ డాక్టరోరల్ కోర్సులు, ఆన్‌లైన్ కోర్సులను ఇండియాన యూనివర్సిటీ తరపున అందిస్తున్నట్లు తెలిపారు. ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్‌తో పాటు ఇతర విభాగాలతోను సంయుక్తంగా కోర్సుల నిర్వహణ, రీసర్చ్ భాగస్వామ్యంపై ఆసక్తి కనభరిచారు. ఆయా అంశాలపై వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్‌లతో కులంకశంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.గిరిజా శంకర్‌తో పాటు కళాశాల ఆచార్యులు కె.ఈశ్వర్ కుమార్, వర్సిటీ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ఏయూ శిక్షణతో

# చిన్నారులకు ఆరోగ్య యోగం



### చిన్నారుల ఆరోగ్యానికి ఏయూ యోగా విలేజ్ బాటలు

### పీజీ విద్యార్థుల పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణా శిబిరం

### ఏకాగ్రత, ప్రశాంత, శరీరక ఉల్లాసం పెంచేలా యోగాసనాల్లో తర్ఫీదు




**ఏయూ న్యూస్, మే :** వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని ఏయూ యోగా విలేజ్ చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిబిరానికి విశేష స్పందన లభించింది. క్రమశిక్షణ, ఏకాగ్రత, ప్రశాంత దిశగా పిల్లలను ముందుకు నడిపించాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఈ శిక్షణలో వారి చిన్నారులను భాగస్వాములను చేస్తున్నారు. వారి పిల్లల శారీరక, మానసిక ధృడత్వానికి బాటలు వేస్తున్నారు.

**శిక్షణ ఇలా..**

నిత్యం చిన్నారులతో 10 నుంచి 15 నిమిషాలు సూక్ష్మ వ్యాయామం చేయిస్తారు. తద్వారా శరీరంలో ప్రతీ అవయవాన్ని యోగాసనాలు వేయడానికి సిద్ధం చేయడం జరుగుతుంది. చిన్నారుల్లో స్థిరత్వాన్ని కల్పించడానికి ఉపకరించే నటరాజ ఆసనం, త్రికోణాసనం, ఏకపాద ఆసనం వంటివి నేర్పుతున్నారు. కంటికి బలాన్ని అందించేలా త్రాటక వ్యాయామం చేయిస్తున్నారు. నేత్ర సమస్యలను నివారించడానికి, కంటి చూపు మెరుగవడానికి ఇది ఎంతో ఉపకరిస్తుంది. శరీరంలోని అవయవాలను అనుసంధానం చేస్తూ, శరీరానికి అవసరమైన సంపూర్ణ వ్యాయామాన్ని అందించేలా సూర్యనమస్కారాలు సాధన చిన్నారులు రోజూ చేస్తున్నారు. వీటి వల్ల శ్వాస, జీర్ణ వ్యవస్థలు మెరుగవడం, శరీరంలో ఫ్లెక్సిబిలిటి పెరుగుతుంది. వెన్నును బలోపేతం చేసే విధంగా భుజంగాసనం, దండాసనం తదితర ఆసనాలపై అవగాహన కల్పిస్తున్నారు. అదే విధంగా రక్త ప్రసరణ వ్యవ స్థను ఇవి చైతన్యవంతం చేస్తాయి. మజిల్స్, జీర్ణ వ్యవస్థకు దోహదపడే ధనురాసనం నేర్పిస్తున్నారు. మనస్సుకు స్థిరత్వాన్ని ఇచ్చే ప్రాణాయామం, ఓం కారం సాధన వంటివి చివరగా చేయించడంతో చిన్నారుల రోజువారి శిక్షణ పూర్తవుతుంది.

### యోగా విలేజ్ సేవల్లో అందరి భాగస్వామ్యమే లక్ష్యం



ఏయూ యోగా విలేజ్ అందిస్తున్న సేవల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. దీనిలో భాగంగానే వర్సిటీ ఉన్నతాధికారులు సూచించిన విధంగా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నాం. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఈ ఉచిత యోగ శిబిరానికి మంచి స్పందన లభించింది. చిన్నారులు ఎంతో ఆసక్తితో శిబిరాలకు వస్తున్నారు.

**- ఆచార్య కె.రమేష్‌బాబు, యోగ విభాగాధిపతి**

### యోగా చాలా నచ్చింది



ఏయూ యోగా విలేజ్‌లో శిక్షణ చాలా బాగుంది. యోగ చేయడం నాకు చాలా నచ్చింది. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఇంటి దగ్గర క్రమం తప్పకుండా సాధన చేస్తున్నాను. ఇక్కడి అధ్యాపకులు ఎంతో క్రమశిక్షణ, ఓపికతో తరగతులు నిర్వహిస్తున్నారు. విభిన్నమైన యోగ నియమాలు, ఆసనాలు నేర్పిస్తున్నారు. ఏకాగ్రత పెరగడానికి, బాగా చదవడానికి, శారీరక వ్యాయామానికి ఈ శిక్షణ ఉపయుక్తంగా నిలుస్తాయి.

**- సమన్విత, విద్యార్థిని**

### ఏకాగ్రత పెరిగింది



ఏయూ యోగా విలేజ్ శిక్షణలో భాగస్వామిని కావడం ఆనందంగా ఉంది. ఇక్కడ నిత్యం యోగా సాధన చేయడం వల్ల నాలో చాలా మార్పులు జరిగాయి. చదువుపై ఏకాగ్రత పెరిగింది. అదే సమయంలో చిరాకుతో పాటు కోపం వంటివి తగ్గడం గమనించాను. ఒక విధమైన ప్రశాంత యోగాతో కలుగుతోంది. చిన్న వయసులో యోగ శిక్షణ తీసుకోవడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయని భావిస్తున్నాను.

**- ఉమామహేశ్వరి, విద్యార్థిని**

### ఆసక్తిగా నేర్చుకుంటున్నారు



యోగ శిక్షణ చిన్నారులకు ఎంతగానో తోడ్పడుతొంది. చిన్నారులు ఎంతో ఆసక్తిగా యోగాసనాలు నేర్చుకుంటున్నారు. ఎంతో కష్టమైన ఆసనాలను సైతం సులభంగా వేస్తున్నారు. నిత్యం సాధన చేస్తే మంచి ఫలితాలు సాధిస్తారు. విభాగ ఆచార్యుల పర్యవేక్షణలో చిన్నారుల్లో ఏకాగ్రత పెంచే ఆసనాలు నేర్పించడం జరుగుతోంది. ఈ శిక్షణలో మరింత మంది చిన్నారులు భాగస్వాములు కావాలి.

**- యామిని, పీజీ విద్యార్థిని, ఏయూ యోగా విలేజ్**

Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr.V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422